www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 216 | శనివారం | 18 జనవరి, 2025

## ఖేల్‌రత్న పురస్కారాల ప్రదానం

- అందజేసిన రాష్ట్రపతి ముర్ము
- ఖేల్‌రత్న అందుకున్న మను, గుకేశ్
- దీప్తి జివాంజీకి రేవంత్‌రెడ్డి విషెష్



**న్యూఢిల్లీ:** భారత అత్యున్నత క్రీడాపురస్కారం మేజర్ ఖేల్ రత్నను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. షూటింగ్‌లో డబుల్ ఒలింపిక్ పతకాలను గెలుచుకున్న మనుబాకర్, ప్రపంచ చెస్ చాంపియన్ గుకేష్, హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్‌కుమార్‌లు రాష్ట్రపతి నుండి ప్రతిష్టాత్మకమైన ఖేల్ రత్న అవార్డులను అందుకున్నారు.

మిగతా 2 లో



# పెట్టుబడులే లక్ష్యం

### స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

### సింగపూర్ యూనివర్సిటీతో ఎంఓయూ

సీఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం

> తెలంగాణలో విదేశీ పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి బృందం పర్యటిస్తోంది. ఓపినింగే అదిరిపోయే ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి సర్కార్. తెలంగాణలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యమం అయ్యేందుకు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, సెంట్రల్ కాలేజీతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. అంతకుముందు.. సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:** నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది.

మిగతా 2 లో

## నేరేడ్‌మెట్ పరిధిలో డ్రగ్స్ స్వాధీనం




- నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారుగా గుర్తింపు
- రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు వెల్లడి

04

## వైట్‌హౌస్‌పై దాడికి యత్నం

- భారత సంతతికి చెందిన సాయివర్షిత్‌కు 8 ఏండ్ల జైలు

04



## మెదక్ ఎంపీ అరెస్ట్

- పటాన్‌చెరు ఠాణాకు రఘునందన్‌రావు తరలింపు
- పోలీసులు, గిరిజనుల మధ్య వాగ్వాదం.. ఉద్రిక్తం..

02





## రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే..
# రాజీనామా చేస్తాం

- సర్పంచ్ ఎన్నికల్లో నిలదీయండి
- ఆరు అని.. అర గ్యారెంటీ అమలు
- చేవెళ్లలో ఉప ఎన్నిక ఖాయం
- హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
- షాబాద్ బీఆర్ఎస్ రైతు ధర్నా సభలో కేటీఆర్

**ప్రజానావ, రంగారెడ్డి:** కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు.

మిగతా 3 లో

## ప్రజల దృష్టిని మళ్లించేలా రాజకీయ ఎత్తుగడలు

- కేసులపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేటీఆర్
- రైతుభరోసాపైనా రాజకీయ ధర్నాలు
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ జీవన్ రెడ్డి

03





03

## బ్రిజేష్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం

- ఇది ముమ్మాటికీ నాటి కేసీఆర్ ప్రభుత్వ విజయం
- మాజీ మంత్రి హరీష్ రావు

## కావాలనే కేసులు

పోలీసుల 32 ప్రశ్నలకు ఎమ్మెల్యేగా సమాధానం ఇచ్చా

దాదాపు గంట పాటు విచారణ చేసిన పోలీసులు..

పోలీస్ విచారణ తర్వాత కౌశిక్ రెడ్డి కామెంట్స్



02

# 26 నుంచి రేషన్ కార్డులు

- పాత కార్డులు తొలగించడం లేదు
- అర్హులందరికీ కార్డులు ఇస్తాం
- విపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మకండి
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

03



పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్ధమని, అలాంటివి నమ్మవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు.

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..




# స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

**సింగపూర్ యూనివర్సిటీతో ఎంఓయూ**

**సీఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం**



**ప్రజానావ, ఖైరతాబాద్:** నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యుంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే ఈ కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది. కాగా.. ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వీవీఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ భేటీలో పాల్గొన్నారు.



# కావాలనే కేసులు

**ప్రజానావ, ఖైరతాబాద్:** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. తన న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ విధులకు ఆటంకం కలిగించిన కేసులో కౌశిక్‌రెడ్డిని విచారించారు. గతేడాది డిసెంబర్ 4న ఫోన్ ట్యాపింగ్ జరిగిందని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు కౌశిక్‌రెడ్డి వెళ్లారు. సీఐ వాహనానికి తన వాహనం అడ్డుపెట్టి అనుచరులతో హల్‌చల్ చేశారు. దీంతో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. మాసబ్ ట్యాంక్‌లో విచారణ ముగిసిన అనంతరం కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా వేధిస్తుందో అందరూ గమనిస్తున్నారని విమర్శించారు. బాధ్యతగల పౌరుడిగా విచారణకు సహకరించేందుకు పోలీసు స్టేషన్‌కు వచ్చినట్లు చెప్పారు. 'గతంలో బంజారాహిల్స్‌లో పిటిషన్ ఇచ్చేందుకు సీఐ దగ్గరికి వెళ్తే ఆయన లేచి పరుగులు పెట్టబోయారు. బాధ్యత గల ఎమ్మెల్యేగా నేను స్టేషన్‌కు వెళ్లినప్పుడు సీఐగా ఆయన బయటికి పరుగులు పెట్టొచ్చా అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయానికి వచ్చినప్పుడు రిసీవ్ చేసుకోవాలా వద్దా? సీఐ బయటికి వెళ్తున్న క్రమంలో.. నేను పిటిషన్ ఇచ్చేందుకు వచ్చానని చెప్పాను. పిటిషన్ తీసుకొని వెళ్తే అయిపోతుంది కదా అన్నాను. పిటిషన్ ఇచ్చిన రెండు గంటల తర్వాత నాపై కేసులు నమోదు చేశారు. వందలాది మంది పోలీసులను మరుసటి రోజు నా ఇంటికి పంపించారు. డోర్లు పగులగొట్టి నా బెడ్‌రూమ్ దగ్గరికి వచ్చి అరెస్టు చేశారు. నా ఇంటి డోర్లు పగులగొట్టే హక్కు పోలీసులకు ఎవరు ఇచ్చారు? నా బెడ్‌రూమ్ దగ్గరికి వచ్చి అరెస్టు చేసేందుకు నేను క్రిమినల్‌నా?' అని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.

# ఖేల్‌రత్న పురస్కారాలను ప్రదానం

- అందజేసిన రాష్ట్రపతి ముర్ము
- ఖేల్‌రత్న అందుకున్న మను, గుకేశ్
- దీప్తి జివాంజీకి రేవంత్‌రెడ్డి విషెష్





**న్యూఢిల్లీ:** భారత అత్యున్నత క్రీడాపురస్కారం మేజర్ ఖేల్ రత్నను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. షూటింగ్‌లో డబుల్ ఒలింపిక్ పతకాలను గెలుచుకున్న మనుబాకర్, ప్రపంచ చెస్ చాంపియన్ గుకేష్, హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్‌కుమార్‌లు రాష్ట్రపతి నుండి ప్రతిష్టాత్మకమైన ఖేల్ రత్న అవార్డులను అందుకున్నారు. వీరితో పాటు 32 మంది అథ్లెట్లను అర్జున అవార్డుతో సత్కరించారు. వీరిలో 17 మంది పారాఅథ్లెట్లు కావడం విశేషం. ఐదుగురు ద్రోణాచార్య పురస్కారాలును అందుకున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన రెజ్లర్ అమన్ సెహ్రావత్, షూటర్లు స్వప్నిల్ కుసాలే, సరబ్జోత్ సింగ్, పురుషుల హాకీ క్రీడాకారులు జర్మన్ ప్రీత్ సింగ్, సుఖ్‌జీత్ సింగ్, సంజరు అభిషేక్ సహా పలువురు క్రీడాకారులు అర్జున అవార్డులను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారిణులు జివాంజి దీప్తి (పారాఅథ్లెటిక్స్), జ్యోతి యర్రాజీ (అథ్లెటిక్స్) అర్జున పురస్కారాలను స్వీకరించారు. 2014నుంచి అథ్లెటిక్స్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న జ్యోతి.. 2019లో తొలిసారి జాతీయ అండర్-18 మహిళల హర్డిల్స్‌లో స్వర్ణ పతకం కైవసం చేసుకొని అందరి దృష్టిని ఆకర్షించింది. 2022 ఆసియా క్రీడల్లో 100మీ. హార్డిల్స్‌లో రజత పతకం సాధించి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ 100మీ. హార్డిల్స్‌లో భారత్‌నుంచి ప్రాతినిధ్యం వహించిన ఏకైక మహిళా అథ్లెట్‌గా జ్యోతి యర్రాజి చరిత్ర సృష్టించారు. పారిస్ పారా ఒలింపిక్స్‌లో మహిళల 400మీ. 20 విభాగంలో దీప్తి కాంస్యం సాధించింది. 55.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని ఈ ఫీట్ సాధించింది.

**మన తెలంగాణ క్రీడారత్నం..**

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో తెలంగాణ క్రీడాకారిణి పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజీ అర్జున అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రకటనలో అథ్లెట్ దీప్తి జీవాంజికి శుభాకాంక్షలు తెలిపారు. మన తెలంగాణ క్రీడారత్నం.. వరంగల్ ముద్దుబిడ్డ, పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తే అంటూ అభినందించారు. తెలంగాణ నుంచి మరింతమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన స్పోర్ట్స్ పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

# మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అరెస్ట్



**ప్రజానావ, సంగారెడ్డి:** మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం సాయంత్రం వెలిమల తండాలో రఘునందన్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రఘునందన్ రావును నేరుగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎంపీ రఘునందన్ రావు ఉదయం నుంచి గిరిజనులకు మద్దతుగా ఆందోళన నిర్వహించారు. పోలీసులు పలుమార్లు బుజ్జగించే ప్రయత్నం చేసినా రఘునందన్ రావు ఆందోళన విరమించలేదు. దీంతో రఘునందన్ రావును పోలీసులు అరెస్టు చేశారు. రఘునంనదన్ రావును అరెస్టు చేసే సమయంలో.. పోలీసులను గిరిజనులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గిరిజనులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరగ్గా.. ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. వెలిమల భూవివాదం 10 రోజులుగా కొనసాగుతున్నది. తమకు న్యాయం చేయాలంటూ గిరిజనులు నిత్యం ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నారు. కానీ, ప్రభుత్వం తరపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవటంతో.. గిరిజనుల ఆందోళనకు మద్దతుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మద్దతు తెలిపారు. గిరిజనులకు బీజేపీ అండగా నిలుస్తుందని.. గురువారం పార్టీ కార్యాలయంలో ప్రకటించిన రఘునందన్ రావు.. శుక్రవారం ఉదయం పార్టీ శ్రేణులతో కలిసి వెలిమల తండాకు చేరుకున్నారు. గిరిజనులతో కలిసి వెలిమల తండా నుంచి సదరు భూముల వద్దకు ర్యాలీగా చేరుకుని రఘునందన్ రావు ఆందోళన నిర్వహించారు. ఎంతసేపటికీ ఆందోళన విరమించకపోవటంతో.. పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని ఆందోళనకారులను చెదరగొట్టారు. అయితే.. రఘునందన్ రావును పోలీసులు అరెస్ట్ చేయటంతో.. తర్వాత ఏం జరగనుందని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రఘునందన్ రావును అరెస్టు చేయటంపై అటు గిరిజనులు, ఇటు బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సైఫ్‌పై దాడిలో క్రిమినల్ గ్యాంగు ప్రమేయం

**అలాంటిదేమీ లేదని తోసిపుచ్చిన మంత్రి**



**ముంబై :** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై దుండగుడి దాడి ఘటనతో ముంబయి నగరం మరోసారి ఉలిక్కిపడింది. గతంలో ప్రముఖులపై మాఫియా గ్యాంగ్‌లు దాడులకు పాల్పడిన ఘటనలను గుర్తుచేసింది. అయితే, సైఫ్ దాడి వెనుక చోరీ ఉద్దేశం మాత్రమే కనిపిస్తోందని మహారాష్ట్ర హోంశాఖ సహాయ మంత్రి యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. దీనిలో క్రిమినల్ గ్యాంగ్‌ల ప్రమేయాన్ని తోసిపుచ్చారు. 'సైఫ్‌పై దాడి చేసినట్లుగా భావించి ఓ అనుమానితుడి ముంబయి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీసీటీవీలో కనిపించిన వ్యక్తి ముఖానికి దగ్గర పోలికలు ఉన్న ఈ యువకుడికి నేర చరిత్ర ఉంది. అయితే, ఈ ఘటనతో అతడికి సంబంధం లేదని గుర్తించాం. కేసు దర్యాప్తు కొనసాగుతోంది' అని మహారాష్ట్ర మంత్రి యోగేశ్ కదమ్ పుణెలో విలేకరులతో పేర్కొన్నారు. మరో వ్యక్తిని కూడా పోలీసులు ట్రాక్ చేస్తున్నారని చెప్పారు. దాడిలో ఘటనలో క్రిమినల్ గ్యాంగ్‌ల ప్రమేయంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. అటువంటి కోణం లేదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని మంత్రి పేర్కొన్నారు. కేవలం చోరీ కోసమే నిందితుడు వచ్చినట్లు ఇప్పటివరకు తెలిసిందన్నారు. ఏదైనా బెదిరింపు వచ్చినట్లు సైఫ్ నుంచి పోలీసులకు ఇప్పటివరకు ఎటువంటి సమాచారం లేదని, సెక్యూరిటీని కూడా కోరలేదని చెప్పారు. ఒకవేళ భద్రతను కోరితే నిబంధనల ప్రకారం కల్పిస్తామన్నారు. సైఫ్ శరీరం నుంచి పదునైన వస్తువును బయటకు తీసినట్లు లీలావతి ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. ఆయన వెన్నెముకకు ఎటువంటి ప్రమాదం లేదన్నారు. ఐసీయూ నుంచి ప్రత్యేక రూమ్‌కు తరలిస్తామని.. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని చెప్పారు. మరో రెండు, మూడు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందన్నారు.



# కృష్ణాజలాలపై కెసిఆర్ పోరు ఫలించింది

**ప్రజానావ, ఖైరతాబాద్:** బీడుబడ్డ తెలంగాణ భూములకు కృష్ణా జలాలను మళ్లించాలని ఉద్యమ నేత కెసిఆర్ చేసిన కృషి ఫలించిందని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో వాటాపై ట్రిబ్యునల్ ఉత్తర్వులపై ఎంఎల్‌సి కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. కృష్ణా నీళ్లలో మా వాటా మాకే అని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన పోరాట ఫలాలు అందుకోవడం ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల వారీగా నీటి కేటాయింపులపై విచారణ జరపాలని గత పదేళ్లుగా కెసిఆర్ చేసిన వాదనకే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మొగ్గు చూపడం సంతోషకరమని అన్నారు. ఇది బిఆర్ఎస్ పార్టీ విజయం?తెలంగాణ ప్రజల విజయం అంటూ ట్వీట్ చేశారు.

# కలకలం రేపిన అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసు

**పది ప్రత్యేక బృందాలతో పలుచోట్ల గాలింపు ▪ బిహార్‌కు చెందిన అమిత్ కుమార్ ముఠాగా గుర్తింపు**

**ప్రజానావ, హైదరాబాద్:** కలకలం రేపిన అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పది ప్రత్యేక బృందాలతో హైదరాబాద్ సహా రాయ్‌పుర్, బిహార్‌తో పాటు అనుమానిత ప్రాంతాల్లో పోలీసుల గాలింపు కొనసాగుతోంది. కాల్పులు జరిపింది బిహార్‌కు చెందిన అమిత్ కుమార్ ముఠాగా పోలీసులు గుర్తించినట్టు సమాచారం. బీదర్‌లో దోపిడీకి పాల్పడి అక్కడ ఇద్దరిపై కాల్పులు జరిపి.. నగరంలోకి ప్రవేశించి ఇక్కడ నుంచి రాయ్‌పుర్ మీదుగా పారిపోవాలని ప్రయత్నించినట్టు పోలీసులు గుర్తించారు. ముఠాలో ప్రధానంగా అమిత్‌కుమార్ కీలకంగా ఉన్నట్టు.. అతనిపై బిహార్‌లో దోపిడీ, దొంగతనం వంటి పలు కేసులు ఉన్నట్టు గుర్తించారు. బిహార్ పోలీసులను సంప్రదించిన నగర పోలీసు ఉన్నతాధికారులు అమిత్‌కుమార్ నేరాల చిట్టా గురించి ఇప్పటికే తెలుసుకున్నట్టు సమాచారం. అమిత్ ముఠా కర్ణాటకలోని బీదర్, ఆ తర్వాత హైదరాబాద్‌లో కాల్పులతో బీభత్సం సృష్టించారు. బీదర్‌లో ఏటీఎంలో డబ్బులు నింపేందుకు వచ్చిన ఇద్దరు సెక్యూరిటీ సిబ్బందిపై కాల్పులు జరిపి నగదుతో ద్విచక్ర వాహనంపై పరారై హైదరాబాద్‌లో ప్రత్యక్షమయ్యారు. అఫ్జల్‌గంజ్ నుంచి ప్రైవేటు ట్రావెల్స్‌లో రాయ్‌పుర్ వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే ట్రావెల్స్ సిబ్బంది బ్యాగులు తనిఖీ చేయడం, కట్టలకొద్దీ డబ్బును చూసి అనుమానంతో ప్రశ్నించడంతో నిందితులు ఒకరిపై రెండు రౌండ్ల కాల్పులు జరిపి పరారయ్యారు. బీదర్‌లో జరిపిన కాల్పుల్లో ఒకరు మరణించగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లో జరిపిన కాల్పుల్లో ఒకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సినీఫక్కీలో జరిగిన ఈ ఘటనలతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. రెండు చోట్లా అత్యంత రద్దీ ప్రదేశాల్లో ఆగంతుకులు ఇంతటి తెగింపు ప్రదర్శించడం గమనార్హం. బీదర్‌లో కాల్పులు జరిపింది బీహార్ ముఠాగా గుర్తించారు. వారం రోజుల క్రితం ఛత్తీస్‌ఘడ్ దోపిడీకి పాల్పడిన బీహార్ ముఠా.. హైదరాబాద్ నుంచి రాయ్‌పూర్.. అక్కడ నుంచి బీహార్ వైపు వెళ్లినట్లు గుర్తించారు. బీదర్‌లో రెండు రోజులుగా రెక్కీ చేసి మరీ అమిత్ కుమార్ ముఠా దోపిడీ చేసింది. అనంతరం బీదర్‌లో దోపిడీ చేసిన నగదును హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఇక్కడ రెండు బ్యాగ్‌లను కొనుగోలు చేసిన ముఠా.. అఫ్జల్‌గంజ్‌లో కొనుగోలు చేసిన బ్యాగ్‌లలోకి డబ్బులు నింపి అనంతరం పరారయ్యారు. పలు దోపిడీ కేసులో అమిత్ కుమార్ కీలక నిందితుడుగా ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ పోలీసులతో బీదర్ పోలీసులు కలిసి రాయ్‌పూర్ వెళ్లారు. రాయ్‌పూర్, బీహార్‌లో పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి దుండగులను పట్టుకుందనేందుకు యత్నిస్తున్నారు. కాల్పుల ఘటనలో నిందితులను పట్టుకునేందుకు మొత్తం 10 టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి తెలిపారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సిటీ శివారులు అన్ని ప్రాంతాల్లో గాలిస్తున్నామన్నారు. ఇద్దరి కదలికలు అనుమానంగా ఉండటంతో డ్రగ్స్, గంజాయి ఏమైనా తరలిస్తున్నారా అనే అనుమానంతో ట్రావెల్స్ సిబ్బంది జహంగీర్ బ్యాగ్‌లు తనిఖీ చేయాలని పట్టుబట్టాడని తెలిపారు. అందులో డబ్బు ఉండటంతో హవాలా డబ్బుగా అనుమానించిన జహంగీర్ పోలీసలకు చెప్తాను అని అన్నాడని.. దీంతో వెంటనే దండుగులు అతనిపై కాల్పులు జరిపినట్లు చెప్పారు. అనంతరం అక్కడి నుంచి ఆటోలో పారిపోయారని.. ట్యాంక్ బండ్ వరకు వెళ్లారన్నారు. అక్కడి నుంచి బీహార్ వెళ్ళి ఉంటారని అనుమానిస్తున్నామన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి వెల్లడించారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం
18 జనవరి 2025


# 26 నుంచి కొత్త రేషన్ కార్డులు

- పాత కార్డులు తొలగించడం లేదు
- అర్హులందరికీ కార్డులు ఇస్తాం
- విపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మకండి
- మంత్రి పొన్నం ప్రభాకర్‌స్పష్టీకరణ



**ప్రజానావ, కరీంనగర్:** పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్ధమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ? 'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం ఇస్తుంది. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయి. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వవచ్చని తెలిపారు. 'పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మవద్దు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారంతో కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి. ఇందుర్తిలో 71 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తున్నాయి. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తున్నాం. ఇందుర్తి మండల ప్రతిపాదనలు పంపాం. రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు ఇందుర్తి మండలం ఏర్పడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కాగా.. ఆరు గ్యారెంటీలను రేవంత్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసింది. ఈ మేరకు రేషన్ కార్డులపై రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కొత్త రేషన్ కార్డులను ఈ నెల26 నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపనుంది. మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం పక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# బ్రిజేష్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం

### ఇది ముమ్మాటికీ నాటి కెసిఆర్ ప్రభుత్వ విజయం

### ప్రకటనలో వెల్లడించిన మాజీమంత్రి హరీష్ రావు




**ప్రజానావ, హైదరాబాద్:** కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేష్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు.. ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ విజయమే అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి నుంచి సెక్షన్ 3 ప్రకారం నీళ్లు కేటాయించాలని కేసీఆర్ పట్టుబట్టారని పేర్కొన్నారు. తాజాగా ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నామని హరీష్ రావు తన ప్రకటనలో తెలిపారు. దీన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. అసలు ఏపీ పునర్విభజన చట్టం, సెక్షన్ 89 తెచ్చిందే కేంద్రంలోని కాంగ్రెస్ సర్కార్ అని గుర్తు చేశారు హరీష్ రావు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందే కాంగ్రెస్ అని విమర్శించారు. ఆ తప్పిదాన్ని సరిదిద్దేందుకు బీఆర్ఎస్‌కు పదేళ్ల కాలం పట్టిందన్నారు. కృష్ణా నదిలో న్యాయమైన వాటా దక్కే వరకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని హరీష్ రావు మరోసారి స్పష్టం చేశారు.కృష్ణా జలాల వివాదంపై బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కీలక ఉత్తర్వులిచ్చింది. కేంద్ర ప్రభుత్వం 2023లో అంతర్రాష్ట్ర జల వివాద చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం జారీ చేసిన తదుపరి టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌పై మొదట రెండు రాష్ట్రాల వాదనలు వినాలని ట్రిబ్యునల్ నిర్ణయించింది. దీనిపై వాదనలు పూర్తయిన తరువాత ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం తుది వాదనలు వింటామని ట్రిబ్యునల్ ధర్మాసనం పేర్కొంది. తదుపరి వాదనలను ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరుగనున్నాయి. ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన నీటిలో ఎవరి వాటా ఎంత అన్నదానిపై వాదనలు విన్న తర్వాతే ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపుల అంశాన్ని ట్రిబ్యునల్ చేపట్టనుంది.

### రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే..

# రాజీనామా చేస్తాం

- సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడిక్కడ నిలదీయండి
- ఆరు గ్యారెంటీలని..అర గ్యారెంటీ అమలు
- బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి
- తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి
- చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం
- హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
- షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కెటిఆర్



**ప్రజానావ, రంగారెడ్డి:** కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా. గతంలో రైతుబంధుకు అడ్డుగా పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే.. నేను, మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తాం' అంటూ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే.. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా.. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని.. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. ఖచ్చితంగా జనవరి 26న రైతులకు ఇస్తానన్న రైతు భరోసాను ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. అది కూడా రూ.12 వేలు కాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలను రైతుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వానాకాలం పంటకు ఎగ్గొట్టిన రైతు బంధును కూడా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓటేయమని అడిగితే.. ముందు బాకీ తీర్చాకే ఓటు వేస్తామని గట్టిగా చెప్పాలని రైతులకు చెప్పారు. రైతులకు ఎకరానికి రూ.17500 బాకీ ఉంటే.. మహిళలకు సంవత్సరానికి రూ.30 వేల మేర రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. 37 రోజులు కాదు దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో.. భయపడేటోడు ఎవడూ లేడు అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం.. అడుగూతనే ఉంటాం. పేదల తరపున కొట్లాడుతూనే ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు వస్తారు.. చేయి గుర్తుకు ఓటేయండి అని అడుగుతారు. మీ సీఎం రైతుభరోసా కింద ఎకరానికి 17500 చొప్పున బాకీ ఉన్నాడు.. ఆ డబ్బులు చెల్లిస్తే ఓట్లు వేస్తామని చెప్పండి. బాకీ ఉన్నోన్ని అడిగినట్టు గల్లా పట్టుకుని అడగాలి.. అభయ హస్తం భస్మాసుర హస్తం అయిపోందని నిలదీయాలని ఆడబిడ్డలకు, రైతులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మహిళలకు చిలుకకు చెప్పినట్టు చెప్పిండు కేసీఆర్. కాంగ్రెసోళ్లను నమ్మకండి అని చెప్పిండు. నెలకు 2500 పడ్డాయా..? 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు అయ్యాయా.? సర్పంచ్ ఎన్నికలప్పుడు వేస్తడు.. మళ్లీ నాలుగేండ్ల వరకు కనిపించడు. కాబట్టి రైతుబీమా, రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎక్కడ అని నిలదీయండని రైతులకు, ఆడబిడ్డలకు కేటీఆర్ సూచించారు. ఈ ఏడాది కాలంలో నాలుగైదు లక్షల లగ్గాలు అయ్యాయి. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా ..? బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా..? పెళ్ళైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు.. పచ్చి అబద్ధాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా.. పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడున్న ఎమ్మెల్యే గెలిచిండు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సంకలో జొచ్చిండు. అభివృద్ధి కోసం పోయాను అని అంటుండు. ఈ ఏడాదిలో ఏం అభివృద్ధి జరిగింది..? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలైందా..? ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీ ఇచ్చావా..? ఏం అభివృద్ధి అయింది.. ఉన్నది పీకింది. ఎన్నికలు వచ్చినప్పుడు చేవెళ్లలోనే కాదు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల 10 నియోజకవర్గాల్లో బుద్ధి చెబుదాం. రైతు భరోసా వేయనందుకు, వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినందుకు, రుణమాఫీ మోసం చేసిందుకు, ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకు, మా భూమి మాకే ఉండాలన్న పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టి హింసించినందుకు.. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం. చివరకు వృద్ధులను కూడా మోసం చేసిండు. ఆసరా పెన్షన్లు 4 వేలు ఇవ్వడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి నోటికి హద్దు లేదు. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటుండు. కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను నేను ఇచ్చిన అని చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడు. ఇవాళ షాబాద్‌లో జరిగిన ధర్నా మొట్టమొదటి.. మిగతా చోట్ల కూడా ధర్నా చేస్తాం. 70 లక్షల మంది రైతుల పక్షాన, 22 లక్షల మంది కౌలు రైతుల పక్షాన, భూమి లేని నిరుపేదల పక్షాన అడుగుతున్నాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకో.. అందరికీ రైతుభరోసా జమ చేయ్.. లేదంటే రేపు పంచాయతీ ఎన్నికల్లో నీ వీపు చింతపండు చేస్తారు మా ఆడబిడ్డలు, రైతులు. ఇది ఆరంభం మాత్రమే.. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతూనే ఉంటాం.. ఎన్ని కేసులు పెట్టినా.. జైళ్లకు పంపించినా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, భారాస నేతలు శ్రీనివాస్‌గౌడ్, పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టిని మళ్లించేలా రాజకీయ ఎత్తుగడలు

### కేసులపై ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న కెటిఆర్

### రైతుభరోసాపైనా రాజకీయ ధర్నాలు

### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ జీవన్ రెడ్డి



**ప్రజానావ, హైదరాబాద్:** ప్రజల దృష్టిని మళ్లించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్ పోరాటం చేయడంతోనే కాంగ్రెస్ రైతుభరోసా ఇచ్చిందని చెప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చురకలంటించారు. అందుకే బిఆర్ఎస్ నేతలు రైతు దీక్ష చేపట్టారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడు తోందని, ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌పై విచారణ జరుగుతోందని, అయితే తనపై వచ్చిన ఆరోపణలను కేటీఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫార్ములా కేసు రేసు నుంచి దృష్టి మరల్చే ఎత్తుగడలను కేటీఆర్ చేస్తున్నారని ఆక్షేపించారు. శుక్రవారం సీఎల్పీ మీడియా పాయింట్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము దీక్ష చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలు చేస్తుందని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఈనెల 26వ తేదీ నుంచి రైతుకు ప్రోత్సహం కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి చెప్పారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో రైతు బంధు పేరుతో ఏడాదికి రూ.8వేల నుంచి రూ.10 వేలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.12 వేలు ఇస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రూ.14వేలు కూడా కాంగ్రెస్ ఇవ్వబోతోందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఎకరాకు రూ.500 బోనస్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. రేషన్ కార్డుల పక్రియ కూడా ఈనెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హౌసింగ్ స్కీంను మర్చిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుందని అన్నారు. బీఆర్ఎస్ 2023 ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ ఎత్తివేసిందన్నారు. బీజేపీ రుణమాఫీ మాట ఊసే ఎత్తలేదని చెప్పారు. కాంగ్రెస్ రుణమాఫీ చేస్తుంటే కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి నీతి ఆయోగ్‌లో ప్రస్తావిస్తే బాగుండేదని తెలిపారు. రైతాంగానికి ఉచిత విద్యుత్ మొదటగా కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు.సన్నాలు పండిస్తే తెలంగాణలో రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు. దేశంలో ఎక్కడా రూ.500 బోనస్ ఇవ్వట్లేదని చెప్పారు. రేషన్ కార్డుల జారీని గత ప్రభుత్వం మర్చిపోయిందని విమర్శించారు. ఈ నెల 26 నుంచి వీటి జారీ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.'గత ప్రభుత్వం రుణమాఫీ చేయలేదు.. వడ్డీ మాఫీ చేసింది. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారమే రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. రుణమాఫీ కోసం కేంద్రం నుంచి రూ.10 వేల కోట్లు సాయం చేసి ఉంటే ప్రభుత్వానికి ఉపయోగపడేది' అని జీవన్‌రెడ్డి తెలిపారు.

# ప్రజావాణిలో 3053 దరఖాస్తులు



**ప్రజానావ, హైదరాబాద్:** ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3053 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111, విద్యుత్ శాఖ కు సంబంధించి 100, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2691 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..





# సీఎం సహాయనిధి, కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

## పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**ప్రజానావ, బెజ్జంకి:** బెజ్జంకి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ చేతులమీదుగా వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిది, కల్యాణలక్ష్మీ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిదన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి చికిత్స చేయించుకున్న వారు నిర్ణీత గడువులోగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజారోగ్యంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, అందులో భాగంగానే ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉంచడమే కాకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మీ పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగం అని తెలిపారు. అనంతరం బెజ్జంకి మండల కేంద్రం, పోతారం, చీలాపూర్, చీలాపూర్ పల్లి, గుండారం, బెజ్జంకి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఇన్‌చార్జి ఎంపీడీఓ అంజయ్య, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు రావుల నర్సయ్య, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు అక్కరవేణి పోచయ్య, శానాగొండ శ్రావణ్, శానాగొండ శరత్, అయిలేని శ్రీనివాస్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, బోనగం రమేశ్, బైర సంతోష్, పులి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి



**ప్రజానావ, బెజ్జంకి:** మహిళలు ఆర్థికంగా ఎదగాలని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బెజ్జంకి మండల కేంద్రంలో కల్లెపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోం దని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు స్వతంత్రంగా ఎదగాలంటే స్వయం ఉపాధి వైపు దృష్టి సారించి, ఇతరులపై ఆధారపడకుండా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను అందిస్తున్నామని గుర్తుచేశారు. క్యాంటీన్లలో తయారుచేసే ఆహార పదార్థాలు, పచ్చళ్లు వంటి ఉత్పత్తులు శుభ్రతతో పాటు నాణ్యతను పాటిస్తే కస్టమర్ల విశ్వాసాన్ని సంపాదించవచ్చని, తద్వారా వ్యాపార అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, డీపీఎం కరుణాకర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఇన్‌చార్జి ఎంపీడీఓ అంజయ్య, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, నాయకులు బైర సంతోష్, కర్రావుల శంకర్, ఏపీఎం నర్సయ్య, సీసీలు సారయ్య, తిరుపతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి పాటుపడతా

- నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ప్రజానావ, బెజ్జంకి:** బెజ్జంకి కొండపై కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఆలయాన్ని ప్రత్యేక గుర్తింపు పొందే ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నూతన ధర్మకర్తల మండలి, ఆలయ అభివృద్ధి కోసం విశేష కృషిచేసి, ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ధర్మకర్తల మండలి, ఆలయ అధికారులు, సిబ్బంది, దాతల సహకారంతో ఆలయానికి మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఆలయ విశిష్టతను, సంప్రదాయాలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. నూతన ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. జెల్ల ప్రభాకర్ యాదవ్ ఆలయ చైర్మన్‌గా ప్రమాణం చేయగా, ధర్మకర్తలుగా బర్ల రాజయ్య, బెజుగం విశ్వప్రసాద్, గుబిరె చంద్రయ్య, దోనె శ్యాం, ఐయలేని జయ, బోనగిరి ప్రభాకర్ (పొట్లపల్లి) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవ్ ఆర్య, డిపిఎం కరుణాకర్, ఏపీఎం నరసయ్య, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, ఈవో విశ్వనాథ్ శర్మ, ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్, అయిలేని శ్రీనివాస్ రెడ్డి, అక్కరవేణి పోచయ్య, బైర సంతోష్, శీలం నర్సయ్య, బాబు, కోటి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# షేక్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

- రూ.30లక్షల ఆస్తి నష్టం
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్



**ప్రజానావ, షేక్‌పేట:** షేక్‌పేట పాత ముంబయి జాతీయ రహదారి పక్కన డ్యూక్స్ అవెన్యూ భవనం రెండో అంతస్తులోని ఆకాశ్ నీట్, ఐఐటీ కోచింగ్ సెంటర్లో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇన్‌స్టిట్యూట్‌లోని ఎలక్ట్రానిక్ పరికరాలు, పుస్తకాలు, ఫర్నిచర్ కాలి బుగ్గయ్యాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. నాలుగు అగ్నిమాపక శకటాలు సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. రూ.30 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని, షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం సంభవించి ఉంటుందని అగ్నిమాక శాఖ అధికారులు తెలిపారు. డ్యూక్స్ భవనం ఐదంతస్తుల్లో ఉంది. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తుల్లో రిలయన్స్ ట్రెండ్స్, రెండో అంతస్తులో ఆకాశ్ కోచింగ్ సెంటర్, మూడో ఫ్లోర్లో జూహి అడ్వాన్స్ ల్యాప్రోస్కోపీ అండ్ సిస్టెరోస్కోపీ క్లినిక్, 4, 5 అంతస్తుల్లో కార్యాలయాలున్నాయి. తెల్లవారుజామున 4.30 ప్రాంతంలో ఆకాశ్ కోచింగ్ సెంటర్‌లోంచి పొగలు రావడం గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. 5.20 గంటల సమయంలో పంజాగుట్ట, మాదాపూర్, లంగర్‌హౌస్, జూబ్లీహిల్స్ నుంచి అగ్నిమాపక శకటాలు, ఒక బ్రాంటో స్నైలిఫ్ట్ చేరుకున్నాయి. భవనం మొత్తం అద్దాలతో ఉండడంతో పొగ దట్టంగా అలుముకుంది. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) సిబ్బంది సహకారం అందించారు. హైదరాబాద్, రంగారెడ్డి డీఎఫ్ఓలు వెంకన్న, కరీముల్లా, డీఆర్ఎఫ్ డీఎఫ్ఓ యజ్ఞ నారాయణ, ఏడీఎఫ్ఓలు సీటీ ప్రసాద్, భాను ప్రతాప్, గోవర్ధన్ రెడ్డి మంటలు అదుపు చేయగా, ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్ఐ గణేష్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ ప్రమాదంలో వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సర్వరాజ్, కృష్ణ రోహిత్‌ను అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా కిందికి తీసుకొచ్చారు.





### ప్రమాద స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్

అగ్ని ప్రమాదం జరిగిన షేక్‌పేట డ్యూక్స్ అవెన్యూ భవనం రెండో అంతస్తులోని ఆకాశ్ కోచింగ్ సెంటర్‌ను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. అగ్నిమాపక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని యాజమాన్యానికి వివరించారు. నిప్పు అంటుకోగానే డీఆర్ఎఫ్, అగ్నిమాపకశాఖకు సమాచారం అందేలా సాంకేతికతను, కృత్రిమ మేధని వినియోగించుకోవాలన్నారు. డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సకాలంలో స్పందించడంతో ప్రమాద తీవ్రత తగ్గించగలిగారన్నారు.



# నూతన నియామకం

**ప్రజానావ, కరీంనగర్:** కరీంనగర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కరీంనగర్ బ్యాంక్ చైర్మన్‌గా గడ్డం విలాసరెడ్డి, సభ్యులుగా మడుపు మోహన్, ముక్క భాస్కర్, బొమ్మరాతి సాయి కృష్ణ, ముద్దసాని క్రాంతి, రేగొండ సందీప్, మూల లక్ష్మి, ఏ. విద్యాసాగర్, ఈ. లక్ష్మణ్ రాజు, ఎండీ సంయుద్దీన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్కరాజులను నియమిస్తూ వ్యవసాయ మరియు సహకార శాఖ జీవో ఆర్‌టి నెం. 490 ద్వారా నియమించినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. తమ నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు వ్యవసాయ, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకి చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి సహా సభ్యులంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ తనను అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ బ్యాంకు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# వైట్‌హౌస్‌పై దాడికి యత్నం

## భారత సంతతికి చెందిన సాయివర్షిత్‌కు 8 ఏండ్ల జైలు

## బైడెన్‌ను హత్య చేసేందుకు వెనుకడలేదని నేరం అంగీకారం



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద 2023లో భారత సంతతి యువకుడు ట్రక్కుతో దాడి కి యత్నించిన ఘటన తీవ్ర కలకలం రేపిన ఘటనలో నిందితుడైన తెలుగు సంతతి వ్యక్తి 19 ఏళ్ల కందుల సాయి వర్షిత్‌కు కోర్టు 8ఏళ్ల జైలుశిక్ష విధించింది. వర్షిత్‌ను అప్పట్లోనే పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా ఈ కేసులో అతడికి 8 ఏళ్ల జైలు శిక్ష విధించినట్లు జడ్జి డాబ్నీ ఫ్రెడ్రిచ్ వెల్లడించారు. నాజీ భావజాలంతో వెళ్లి డెమోక్రటిక్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు యువకుడు యత్నించాడని పేర్కొన్నారు. 'ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాన్ని నాజీ భావజాలంతో కూలగొట్టాలనే ఉద్దేశంతో సాయివర్షిత్ ఈ దాడికి యత్నించాడు. అవసరమైతే అధ్యక్షుడిని కూడా చంపాలని తాను నిర్ణయించు కున్నట్లు అంగీకరించాడు. దీంతో అతడికి 8ఏళ్లు శిక్ష విధించాలని న్యాయస్థానం నిర్ణయించింది. అతడి చర్యల వల్ల ధ్వంసమైన నిర్మాణాల తొలగింపు, పునర్నిర్మాణం మొదలైన ఖర్చులతో కలిపి నేషనల్ పార్క్ సర్వీస్‌కు జాఅ 4,322 డాలర్ల (సుమారు రూ.3,74,000) నష్టం వాటిల్లిందని కోర్టు పేర్కొంది. కోర్టు పత్రాల ప్రకారం.. 2023 మే 22 సాయంత్రం మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నుంచి సాయి వర్షిత్ వాషింగ్టన్ డీసీకి చేరుకున్నాడు. అక్కడ ఓ ట్రక్కును అద్దెకు తీసుకొని రాత్రి 9.35 గంటల ప్రాంతంలో వైట్‌హౌస్ వద్దకువెళ్లి సైడ్‌వాక్‌పై వాహనాన్ని నడిపాడు. పాదచారులు భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. అనంతరం శ్వేతసౌధం ఉత్తరభాగం వైపు భద్రత నిమిత్తం ఏర్పాటుచేసిన ట్రాఫిక్ బారియర్స్‌ను ఢీకొట్టాడు. ఆ తర్వాత ట్రక్కును రివర్స్ చేసి మరోసారి ఢీకొట్టాడు. వాహనం నుంచి కిందకుదిగి నాజీ జెండాను పట్టుకొని నినాదాలు చేశాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. అధ్యక్షుడు జో బైడెను హత్య చేయాలనే లక్ష్యంతో ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి యత్నించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందుకోసం అతడు ఆరు నెలలుగా ఎ÷-లాన్ చేసి మరీ ఈ ఘటనకు పాల్పడినట్లు తేలింది. ఈవిషయాన్ని సాయివర్షిత్ విచారణలో అంగీకరించినట్లు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ వర్గాలు మీడియాకు తెలిపాయి. దీంతో అతడిని అరెస్ట్ చేశారు.

# నేరేడ్‌మెట్ పరిధిలో డ్రగ్స్ స్వాధీనం

- నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారుగా గుర్తింపు
- రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు వెల్లడి




**ప్రజానావ, హైదరాబాద్:** నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 190 గ్రాముల హెరాయిన్, ద్విచక్రవాహనం, మొబైల్స్ సహా ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 23 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మీడియాకు రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు వివరాలు తెలిపారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన మహేష్, మహిపాల్‌గా గుర్తించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో అధిక ధరలకు నిందితులు హెరాయిన్ విక్రయిస్తున్నారని అన్నారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారైనా నేరేడ్‌మెట్ పరిధిలో స్థిరపడ్డారని అన్నారు. వినియోగదారులకు డ్రగ్స్ చేరవేయడంలో వివిధ పద్ధతులు వాడుతున్నారన్నారు. నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేసే వారిగా పనిచేస్తున్నారని తెలిపారు. గ్యాస్ రిపేర్‌కు సంబంధించిన పరికరాల్లో ప్యాక్ చేసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని అన్నారు. గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లలో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారని తెలిపారు. అనుమానం రాకుండా ఇలాంటి టెక్నిక్స్ వాడుతున్నారని చెప్పారు. ఓలా, ఊబర్, రాపిడో సహా ఇతర మార్గాల ద్వారా వీటిని కస్టమర్లకు చేరవేస్తున్నారన్నారు. 200 గ్రాముల హెరాయిన్ లక్ష రూపాయలకు కొనుగోలు చేసి... దానిని దాదాపు రూ. 23 నుంచి 25 లక్షల వరకు విక్రయిస్తున్నారన్నారు. రాజస్థాన్‌కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. 2024 నుంచి ఇప్పటి వరకు రాచకొండ పరిదిలో దాదాపు రూ. 88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశామని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని చెప్పారు. పిల్లలు, యువత ఇలాంటి మత్తు పదార్థాలకు బలికావద్దంటే... ప్రజల సహకారం కూడా కావాలని చెప్పారు. డ్రగ్స్ సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కళాశాలల్లోకి వెళ్లి యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నిన్న జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించి తమ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు కూడా వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారని సీపీ సుధీర్ బాబు తెలిపారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం
18 జనవరి 2025


# పకడ్బందీగా అర్హుల గుర్తింపు సర్వే



- ఎక్కడా పొరపాట్లు జరగకుండా చూడాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో సర్వే ఆకస్మిక తనిఖీ

**ప్రజానావ, ఇల్లంతకుంట:** ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయనున్న పథకాలకు అర్హుల గుర్తింపు కోసం సర్వేను పకడ్బందీగా చేయాలని అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో పాటు జంగారెడ్డి పల్లె, అనంతారంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లకు స్వయంగా వెళ్లి పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు భరోసా పథకం పంపిణీ కోసం కొనసాగుతున్న సర్వేను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీ చేసేందుకు ఇప్పటికే కార్యాచరణ, ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఆయా పథకాలు సంబంధించి గ్రామాల్లో సర్వేను పొరపాట్లు జరగకుండా బాధ్యతాయుతంగా పకడ్బందీగా చేయాలని అర్హులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

### పీహెచ్‌సీ తనిఖీ

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పీహెచ్‌సీని కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. నూతన దవాఖాన నిర్మించే దాకా ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైద్య సేవలను స్థానిక పల్లె దవాఖానలో అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఎంపీడీఓ శశి కళ, తహసీల్దార్ ఫరూఖీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారమే ఇసుక రవాణా



**ప్రజానావ, సిరిసిల్ల బ్యూరో:** జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇసుక రవాణపై అధికారులతో జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మానేరు నది పై మొత్తం ఆరు ఇసుక రీచ్‌లకు అవకాశం ఉందన్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ వద్ద 2 రీచ్‌లు, ఎల్లారెడ్డిపేట మండలం పదిర వద్ద 1, సిరిసిల్ల మండలం సర్దాపూర్ వద్ద 1, తంగళ్లపల్లి మండలం చింతపల్లి వద్ద 1, మందపల్లి వద్ద 1 ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 17 కేనాల్ లైనింగ్ పనులను పరిశీలించి సమర్పించిన నివేదిక వివరాలను పరిశీలించి 35వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను సిరిసిల్ల మండలం పెద్దాపూర్ గ్రామం, తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోనే చెక్ డాం ముంపు ప్రాంతం నుంచి తరలించేందుకు అనుమతి అందించాలని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా నిర్మించే ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్ల, పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఎక్కడా ఇసుక కొరత రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామం వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు పై ఇసుక కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు సంయుక్తంగా పరిశీలించి రెండు, మూడు రోజుల్లో నిబంధనల ప్రకారం నివేదిక అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ జానకి, సిరిసిల్ల తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యోగ్యంకాని భూములు గుర్తించాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్
- రెండు మండలాల్లో ఆకస్మిక తనిఖీ



**ప్రజానావ, ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకానికి అర్హులను గుర్తించాలని, వ్యవసాయ యోగ్యంకాని భూములు గుర్తించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం సింగారం, ముస్తాబాద్ మండలం మద్దికుంటలో రైతుభరోసా కోసం సర్వే శుక్రవారం కొనసాగుతుండగా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ పథకాల అమలు కోసం కొనసాగుతున్న సర్వేపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సర్వే పకడ్బందిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన వన అధికారి లత, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ తహసీల్దార్లు రాంచంద్రం, సురేశ్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

**ప్రజానావ, సిరిసిల్ల బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల, పెద్దలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.ఎస్.రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను పరిశీలించి సిబ్బంది సకాలంలో విధులకు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కేంద్ర ఆరోగ్య పథకాలను సమీక్షించి సకాలంలో లక్ష్యాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. నూతనంగా ప్రారంభించిన పెద్ద లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సేవలు, కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డా. శరణ్య, డా.ప్రేమ్ కుమార్, రమణ ప్రసాద్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.






టీజీఓ (తెలంగాణ గెజిటేడ్ ఆఫీసర్స్ అసోసియేషన్) రాజన్న సిరిసిల్ల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంఘం డైరీ, క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సమర సేన్, ఉపాధ్యక్షులు శరత్, మోతీలాల్, జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, కార్యవర్గ సభ్యులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.
- ప్రజానావ, సిరిసిల్ల బ్యూరో

## కరీంనగర్‌లో గద్దర్ విగ్రహం ఏర్పాటు

**ప్రజానావ, పెద్దపల్లి:** కరీంనగర్ జిల్లా కేంద్రం తెలంగాణ చౌక్‌లో ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారులు దివంగత గద్దర్ విగ్రహం ఈ నెల 31న ఏర్పాటు చేయనున్నట్లు గద్దర్ గళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గద్దర్ విగ్రహ కమిటీ చైర్మన్ గజ్జల స్వామి తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం కళాకారులు, రచయితలు, అభిమానులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రజా యుద్ధ నౌకగా పేరొంది, అనునిత్యం తన ఆట, పాటల ద్వారా ప్రజల పక్షాన పోరాడిన గద్దర్ ను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వివిధ అంశాలపై సదస్సులో చర్చించారు. ముఖ్య సలహాదారు కొరి వేణుగోపాల్, న్యాయవాది పూరేళ్ళ రాములు, విగ్రహ కమిటీ కన్వీనర్ మేడి అంజన్న, కో కన్వీనర్లు మసాల స్వామన్న, తగరం శంకర్ లాల్, జాదవ్, పెరుక రాజన్న, పెద్దపల్లి ఇన్‌చార్జి బొల్లం మల్లేశం, కో ఇన్‌చార్జి ఏట రవి, అసం తిరుపతి, గుల్ల రాజు తదితులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయంపై దాడి చేసిన వారికి ఏడాది జైలు

**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల తహసీల్దార్ ప్రభుత్వ కార్యాలయంపై దాడి కేసులో నిందితులకు గతంలో జైలు శిక్ష విధించగా, ఆ తీర్పుపై కోర్టులో అప్పీల్ చేసుకోగా జిల్లా న్యాయమూర్తి అప్పీల్ ని తిరస్కరించినట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 2017 మార్చి 19న కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో నిమ్మపల్లికి గ్రామానికి చెందిన ఉప్పర కులస్తులు జవ్వాజీ పూజం విమల, చౌక ధర దుకాణం డీలర్ మ్యాదరి చంద్రకళ, మేదరి దేవయ్య, బండ రాజయ్య బండ సత్తయ్య, పూజమ్ రాజయ్య, గంగాధర్, పూజం లింగయ్య, రెడ్డి మల్ల లచ్చయ్య, మ్యాదరి మధు, జవ్వాజీ గంగాధర్ అనే వ్యక్తులు కార్యాలయంలోకి దౌర్జన్యంగా చొరబడి సిబ్బందిని బయటకు వెళ్లగొట్టి కార్యాలయంలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. ఈ విషయంలో అప్పటి తహసీల్దార్ నాగరాజమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయగా, అప్పటి సీఎంస్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మోహన్, సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసులో పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం జవ్వాజీ విమలతో పాటు మరో 10 మంది నిందితులపైన నేరం రుజువు కావడంతో ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ ఒక్కొక్కరికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.3వేల జరిమానా విధించారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ నిందుతులు జిల్లా కోర్టులో అప్పీల్ చేయగా జిల్లా న్యాయమూర్తి వారి అప్పీల్ ను తిరస్కరిస్తూ ఏడాది జైలు శిక్ష విధించిడం జరిగిందని తెలిపారు.

# నిధుల మంజూరుపై బీజేపీ నేతల హర్షం



**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో రూ.35 లక్షల నిధుల మంజూరుపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కోనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్, నిధుల విడుదలకు కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ, డా. చేన్నమనేని వికాస్‌లకు బీజేపీ శ్రేణులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జింక వెంకటి, కోశాధికారి చర్లపల్లి వమాన్, బీజేపీ ఉప అధ్యక్షులు మోతుక్ మోహన్, భైరాగోని సురేశ్, బూత్ అధ్యక్షుడు బోయిని నరసయ్య, జయంత్ రెడ్డి, చల్ల జితేందర్, శ్రీనివాస్, గొల్లపెల్లి శ్రీనివాస్, అక్కమల్ల శంకర్ అక్షేయ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆరాధన మహోత్సవాలు

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి సన్నిధానంలో నాద బ్రహ్మ, లయ బ్రహ్మ సద్గురు శ్రీత్యాగరాజ స్వామి వారి ఆరాధన మహోత్సవాలు శనివారం నుంచి జరగనున్నట్లు ఆలయ ఈవో కే.వినోద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్వామివారి అభిషేకం టికెట్లు 18వ తేదీ నుంచి 22వ తేదీ బుధవారం వరకు ఉదయం 8:30ల తరువాత మాత్రమే ఇస్తారని ప్రకటించారు. ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఆది, సోమవారాలు అభిషేకాలు రద్దు చేసినట్లు ఈవో పేర్కొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొడదాం




**ప్రజానావ, వరంగల్:** డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలపై ప్రజలను జాగృతం చేయాలని తెలంగాణ స్టేట్‌ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ని రాష్ట్ర పౌర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఏకశిలా కరోకే క్లబ్ రెండో వార్షికోత్సవం



**ప్రజానావ, వరంగల్:** ఈ నెల 19న ఏకశిలా కరోకే క్లబ్ రెండవ వార్షికోత్సవాన్ని సంగీత ప్రియుల మధ్య ఘనంగా నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ కూజా, రాజ్ కుమార్ ప్రగళ్లపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన ముఖ్యుల సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. గత రెండేళ్లుగా వరంగల్, హనుమకొండ నగరాల్లో వివిధ పాటల, కవితల కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు ఎందరో నూతన కళాకారులకు పలు అవకాశాలు కల్పిస్తోంది. కళాకారులుగా ఎదగటానికి ప్రోత్సాహాన్ని అందిస్తూ, మరెన్నో సాంస్కృతిక సంస్థలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఏకశిలా కరోకే క్లబ్ సాంస్కృతిక సామాజిక సంస్థ రెండో వార్షికోత్సవాన్ని నిర్వహించడం మహాదానంగా ఉందన్నారు. హనుమకొండ నయీంనగర్ లోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గౌరవ అతిథిగా వాగ్దేవి విద్యా సంస్థల కార్యదర్శి డా. చందుపట్ల దేవేందర్ రెడ్డి హాజరువుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందన్నారు. సంగీతాభిమానులు, కళా పోషకులు, కళారాధకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రేవతి శ్రీగిరిరాజు, సుధా కూజా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

**ప్రజానావ, పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద వ్యాన్, ఆటో యజమానులు, డ్రైవర్లకు పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 1 నుంచి 31 వరకు జాతీయ రోడ్డుభద్రత మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమానికి రామగుండం ట్రాఫిక్ ఏసీపీ జీ.నరసింహులు ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిగే అనర్థాలను వివరించారు. వాహనానికి సంబంధించిన అన్నిరకాల ధ్రువీకరణ పత్రాలు వాహనం వెంట ఉంచుకోవాలని సూచించారు. హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకోవాలన్నారు. ప్రమాద రహిత పెద్దపల్లిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ట్రాఫిక్ ఏసీపీ కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడే ఆర్ఎంపీలపై దాడులు

- ఆర్ఎంపీలపై దాడులు అర్థరహితం
- కనీస అవగాహన లేకుండా జిల్లా వైద్యాధికారి విధులు
- బీఆర్ఎస్ వేములవాడ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు



**ప్రజానావ, వేములవాడ:** స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడే ఆర్ఎంపీలు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తుందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్ఎంపీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలపై అధికారులు, పోలీసులతో ఎందుకు దాడులు చేయిస్తున్నారని ప్రశ్నించారు. డీఎంహెచ్‌ఓను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కనీసం అవగాహన లేకుండా జిల్లా వైద్యాధికారి విధులు నిర్వర్తిస్తున్నారని, ఉద్యోగం చేయడం నచ్చకపోతే లీవ్ లో వెళ్లిపోవాలని సూచించారు. డీఎంహెచ్‌ఓ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఆర్ఎంపీల విషయం ఉందని, దానిని ప్రభుత్వ విప్ మర్చిపోవద్దన్నారు. బీఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తే చట్ట ప్రకారంగా వెళ్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు గోలి మహేశ్, సిరిగిరి చందు, కొండ కనకయ్య, నరాల శేఖర్, నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్, కమలాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రేమ్ చారి, సుంకపాక రాజు, సంధ్యారాణి, సందీప్, రాకేశ్, సాయి, ఉమర్, రఫీక్ , అసద్, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు డప్పుల అశోక్, ప్రభాకర్ రావు, మంతెన సంతోష్, ప్యాక్స్ చైర్మెన్ రామ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.





చెస్ క్రీడలో ప్రపంచ చాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్న దొమ్మరాజు గుకేశ్, భారత మహిళల నెంబర్ వన్ క్రీడాకారిణి కోనేరు హంపిలను కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్, కోచ్, ఇంటిగ్రేటెడ్ చెస్ జిల్లా కార్యదర్శి కంకటి అనూప్ కుమార్ మర్యాదపూర్వకంగా ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా అనూప్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, వెంకటేశ్వరుని ప్రతిమలను జ్ఞాపికలుగా అందించారు. ఈ సందర్భంగా అనూప్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా చెస్ క్రీడను శాసించే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. గుకేశ్, హంపి, అర్జున్, ప్రజ్ఞానంద, విశ్వనాథన్ ఆనంద్ ల స్ఫూర్తితో చెస్ క్రీడ క్రేజీ క్రీడగా మారిందన్నారు. వీరందరి స్ఫూర్తితో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చెస్ క్రీడకు విశేష ఆదరణ వచ్చిందన్నారు. భవిష్యత్తులో వీరందరి స్ఫూర్తితో చెస్ మెగా టోర్నీని నిర్వహించనున్నట్లు తెలిపారు.

- ప్రజానావ, కరీంనగర్

## చల్మెడ వ్యాఖ్యలను ఖండించిన ఆర్ఎంపీ వైద్యులు

### అవగాహన లేకుండా మాట్లాడడం అర్థరహితం



**ప్రజానావ, వేములవాడ:** బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వ్యాఖ్యలపై వేములవాడ ఆర్ఎంపీ, పీఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ చల్మెడ వ్యాఖ్యలను ఖండించారు. గురువారం ఆర్ఎంపీ క్లీనిక్‌లపై జరిగిన దాడిని చల్మెడ రాజకీయం చేయడం తగదన్నారు. దీనిని తామంతా పూర్తిగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. చల్మెడ లక్ష్మీనరసింహారావువి పూర్తిగా అవగాహన లేని అర్థరహితమైన వ్యాఖ్యలని, ఈ ప్రాంతంపై అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ అన్ని విధాలుగా సహకరిస్తున్నారని చెప్పారు. కావాలనే స్వార్థ రాజకీయం కోసం అవగాహన లేకుండా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు ఏమీ చేయలేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ట్రైనింగ్ ఇప్పించిందని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే చేదోడు వాదోడిగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో బెజ్జంకి రవీందర్, వెంకన్న, సోయినేని కరుణాకర్, వాసాల రాజేందర్, బాలయ్య, నరేందర్, శంకర్, నరసయ్య, దాసు వెంకన్న, సుధాకర్, అంజయ్యతో పాటు సుమారు 50మంది ఆర్ఎంపీ, పీఎంపీలు పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయండి




**ప్రజానావ, బెజ్జంకి:** సీపీఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎం పార్టీ నిరంతరం పేదలు, కార్మికులు, కష్టజీవుల, రైతుల హక్కుల కోసం, విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న పార్టీ అని, ప్రజాస్వామ్యం, లౌకిక విధానం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్న పార్టీ ఒక్క సీపీఎం మాత్రమేనన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాశ్ కారత్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం హాజరవుతారని పేర్కొన్నారు. ఈ మహాసభల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక ప్రజా సమస్యలు చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం బెజ్జంకి గ్రామ శాఖ కార్యదర్శి సంఘ ఎల్లయ్య, నాయకులు బోనగిరి లింగం కుంట సత్తయ్య, దుగ్యాని తిరుపతి, ప్రభాకర్, శ్రీనివాస్, మహేశ్, సారయ్య, తిరుపతి, నర్సింగం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రసమయి పరామర్శ

**ప్రజానావ, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. బేగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు కొరివి తిరుపతి కుమార్తె ఇటీవల గాయపడింది. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి లక్ష్మణ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు, కల్లెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మామిడ్ల తిరుపతికి ప్రమాదం జరగ్గా వారందరికీ శుక్రవారం పరామర్శించారు. అదేవిధంగా గుండారం గ్రామానికి చెందిన పరకాల లక్ష్మీ నర్సయ్య, గైని వజ్రవ్వలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రసమయి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, మాజీ ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, మాజీ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చింతలపల్లి సంజీవరెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు చెలుకల తిరుపతి రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎలా శేఖర్ బాబు, యూత్ మండల అధ్యక్షుడు బిగుల్ల మోహన్, నాయకులు ఒగ్గు దేవరాజు, రామలింగారెడ్డి, కత్తి అంజయ్య, కత్తి రాములు, తాళ్లపల్లి నరేశ్ గౌడ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బిగుల్ల దుర్గ సుదర్శన్, మాంకాల రాజు, తాళ్లపల్లి చిన్న శ్రీనివాస్, చిన్న రాజయ్య, ఉత్కం రాములు, పరకాల మహేశ్ తదితరులున్నారు.



## మిడ్ మానేరులో తెప్పల పోటీలు

### హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోని మిడ్ మానేరు జలాశయం లో ముదిరాజ్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెప్పల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలసి బహుమతులను ప్రదానం చేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి తునికి రఘు, ద్వితీయ బహుమతి కూన కుమార్, తృతీయ బహుమతి పండుగ వంశీ అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మన ప్రాంతంలో మూడేళ్లుగా తెప్పల పోటీలు నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. గతంలో చెప్పినట్లుగా నేడు తెప్పల పోటీలను ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. రానున్న రోజుల్లో తెప్పల పోటీలను జిల్లాస్థాయిలో నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మన ప్రాంతంలో ఈ తెప్పల పోటీలు ఒక ట్రెండ్ గా గుర్తుండిపోయేలా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కేజీ కల్చర్ విధానంలో చేపల పెంపకానికి ముంపు గ్రామాల ప్రజలు ముందుకొచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మత్స్యకారులు మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని చేపల పెంపకం చేపట్టాలి. ముదిరాజులను బీసీ-డీ నుంచి ఏలోకి మార్చడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ముంపు గ్రామాల సమస్యలు తెలిసినవాడిగా ముంపు గ్రామాల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, ముంపు గ్రామాల్లో పరిశ్రమల ఏర్పాటుపై ఇటీవల మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించడం జరిగింది ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.



## బల్దియాకు తప్పని కరెంట్ తిప్పలు

### అంధకారంలో సిరిసిల్ల మున్సిపాలిటీ



**ప్రజానావ, సిరిసిల్ల బ్యూరో:** సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో అంధకారం అలుముకుంది. కోట్లలో ఉన్న విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో సెస్ ఉద్యోగులు శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. సరఫరా నిలిపివేయడంతో కార్యాలయంలో పలు సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. కాగా ఉద్యోగులు చీకట్లోనే విధులు నిర్వహించాల్సి వస్తోంది. విద్యుత్ సరఫరా లేక ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ నుంచి దాదాపుగా నాలుగు కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉందని సెస్ అధికారులు వెల్లడించారు. బకాయిలు చెల్లించాలని పలుమార్లు నోటీసులు పంపినా స్పందించకపోవడంతో చివరకు సరఫరా నిలిపివేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఇదిలాఉంటే రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంక్షేమ సమితి సభ్యులు బియ్యం కార్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఒక్క నెల కరెంటు బిల్లు కట్టకపోతే ముక్కుపిండి వసూలు చేసే అధికారులు మున్సిపల్‌కు మాత్రం రూ.4కోట్ల వరకు ఎలా ఆగారని ప్రశ్నించారు. మున్సిపల్ పాలన గడువు మరో 10 రోజుల్లో ముగియనుండడంతో ఇలా చేయటం ఏంటని ప్రశ్నించారు. ఇదంతా రాజకీయ లబ్ధి కోసం జరిగే కుట్రలో భాగమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సాక్షర భారత్‌ను పునఃప్రారంభించాలి

### ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేత



**ప్రజానావ, బెజ్జంకి:** మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి బెజ్జంకి వచ్చిన క్రమంలో బెజ్జంకి మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ దొగ్గల ఉదయ్ కుమార్ వినతి పత్రం అందించారు. గ్రామంలో సాక్షర భారత్ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు ఇతర అభివృద్ధి పథకాలు అమలు చేయటం వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేశామన్నారు. తమను గత ప్రభుత్వం విధుల్లోకి తీసుకుంటామని చెప్పి మొండి చెయ్యి చూపిందని వాపోయారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వమే సాక్షర భారత్ కార్యక్రమం ప్రారంభించిందని, తప్పకుండా న్యాయం చేస్తుందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని రాష్ట్ర రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడల రాహుల్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ గా నియమితులైన తరువాత మొదటిసారి కలెక్టర్‌ను కలిసిన ఆయన శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు, రవాణా శాఖకు సంబంధించిన పలు అంశాలతో ప్రొటోకాల్ అంశాలపై జిల్లా కలెక్టర్ తో పడాల రాహుల్ చర్చించారు.

- ప్రజానావ, కరీంనగర్



# భారత క్రికెట్‌లో ప్రక్షాళన..

## బీసీసీఐ '10 పాయింట్ల' పాలసీ!




**ముంబై:** ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టాక టీమ్ఇండియా వరుసగా రెండు టెస్టు సిరీస్‌లను ఓడిపోయింది. దీంతో జట్టును ప్రక్షాళన చేయాలని బీసీసీఐ భావిస్తోంది. గత సమీక్ష సమావేశంలో పలు నిబంధనలను అమల్లోకి తీసుకురానున్నట్లు సూచనప్రాయంగా వెల్లడించింది. తాజాగా ఇప్పుడు పది పాయింట్లతో కూడిన పాలసీని సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దేశవాళీ క్రికెట్‌ను తప్పనిసరి చేయడం ప్రధానమైనదిగా తెలుస్తోంది. ఫిట్‌నెస్ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసినట్లు సమాచారం. బీసీసీఐ అమలుచేయాలనుకుంటోన్న పది పాయింట్లు ఇవే ఉండొచ్చని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. వీటినుంచి మినహాయింపు కావాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందేనని అందులో పేర్కొంది. అలాకాకుండా అతిక్రమిస్తే మాత్రం జాతీయ జట్టుతో పాటు ఐపీఎల్ మ్యాచుల్లోనూ నిషేధం విధించే అవకాశం ఉంది.

- **ఎండార్స్‌మెంట్‌లు:** సిరీస్ పర్యటన సమయంలో ఎలాంటి వ్యక్తిగత షూటింగ్‌లు లేదా ఎండార్స్‌మెంట్‌లకు బీసీసీఐ అనుమతి లేదు. మ్యాచ్‌లపై దృష్టి మళ్లకుండా ఉండేందుకే ఈ నిర్ణయం.
- **కుటుంబసభ్యులకు అనుమతి:** విదేశంలో ఏదైనా సిరీస్ 45 రోజులకు మించి పర్యటన ఉంటే కుటుంబాలకు కేవలం రెండు వారాల సమయం మాత్రం ఇవ్వనుంది. తక్కువ వ్యవధి గల సిరీస్‌లో కేవలం వారం రోజులు మాత్రమే కేటాయించనుంది.
- **ఆటగాళ్ల ప్రయాణం:** ఏ సిరీస్‌కైనా వ్యక్తిగతంగా కాకుండా జట్టుతోపాటే కలిసి ప్రయాణించాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల ప్లేయర్ల మధ్య అనుబంధం కలుగుతుంది. ఫ్యామిలీతో ప్రయాణించాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి.
- **దేశవాళీ మ్యాచ్‌లు:** ప్రతి క్రికెటర్ జాతీయ జట్టుకు ఎంపిక కావాలంటే దేశవాళీలో ఆడాల్సిందే. కుర్రాళ్లతోపాటు సీనియర్లకూ ఈ నిబంధన వర్తిస్తుంది. సరైన కారణం చూపించి మినహాయింపు పొందితే ఫర్వాలేదు.
- **వ్యక్తిగత సిబ్బంది:** జట్టులోని ఎవరైనా సరే బోర్డు అనుమతి లేకుండా వ్యక్తిగత సిబ్బందిని వెంట తీసుకువెళ్లడం కుదరదు. కావాలంటే ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాల్సిందే.
- **లగేజీ పరిమితులు:** గతంలో ఎంత లగేజీని వెంట తీసుకెళ్లినా దానికి బీసీసీఐ రుసుం చెల్లించేది. ఇకనుంచి 150 కేజీల వరకు మాత్రమే అనుమతి ఇవ్వనుంది. అంతకుమించితే ప్లేయర్లే ఛార్జీలు చెల్లించాలి.
- **ప్రాక్టీస్ తర్వాత:** ప్రాక్టీస్ చేసేందుకూ జట్టులోని ప్రతి క్రికెటర్ రావాలి. సహచర క్రికెటర్లతో కలిసి ఒకే బస్సులో ప్రయాణించాలి.
- **బోర్డు కార్యక్రమాలకు:** బీసీసీఐ నిర్వహించే మీటింగ్‌లు, కార్యక్రమాలకు అందరూ అందుబాటులో ఉండాలి. ఇలా చేయడం వల్ల బోర్డుతోపాటు క్రికెట్ అభివృద్ధికి ఉపయోగపడుతుంది.
- **మ్యాచ్‌ల అనంతరం:** ఏదైనా పర్యటనలో సిరీస్ లేదా మ్యాచ్ ముగిసిన వెంటనే కొందరు వ్యక్తిగతంగా వెళ్లిపోతున్నారు. ఇకనుంచి జట్టుతోపాటే వెళ్లాలి. అందరూ కలిసే ప్రయాణించాలి.
- **రూమ్ షేరింగ్:** ఇప్పటివరకు స్టార్ క్రికెటర్లకు వ్యక్తిగత రూమ్‌లు ఇచ్చేవారు. కుటుంబసభ్యులతో కలిసి ఉండేవారు. ఇకపై సహచర ప్లేయర్లతో కలిసి రూమ్‌ను పంచుకోవాలి. ఫ్యామిలీ వచ్చినప్పుడు మాత్రమే ప్రత్యేకంగా ఉండేందుకు అనుమతి వస్తుంది.

# ఇప్పటికే భారత జట్టు ఖరారు

## కొత్త వారికి నో ఛాన్స్ : డీకే



**ముంబై:** ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. భారత్ ఇంకా తన స్క్వాడ్‌ను ప్రకటించలేదు. జనవరి 19లోగా ఎప్పుడైనా ఈ ప్రకటన రావొచ్చు. ఈ రేసులో దేశవాళీలో అదరగొట్టిన కరుణ్ నాయర్ కూడా ఉన్నాడని వార్తలు వస్తున్నాయి. అయితే, భారత మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ మాత్రం జట్టు ఎంపిక ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చి ఉంటుందని.. కొత్తవారికి అవకాశం కష్టమేనని వ్యాఖ్యానించాడు. మయాంక్ అగర్వాల్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నాడని పేర్కొన్నాడు. 'కరుణ్ నాయర్ పేరు ఇప్పుడు బాగా వినిపిస్తోంది. అతడు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. మయాంక్ అగర్వాల్ కూడా బాగానే ఆడాడు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత వన్డే జట్టు ఇప్పటికే సిద్ధమైందని భావిస్తున్నా. పెద్దగా మార్పులు కూడా ఉండకపోవచ్చు. కరుణ్ నాయర్‌ను జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లూ వస్తున్నాయి. పునరాగమనం చేసేందుకు అతడికి హక్కు ఉంది. బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. కానీ, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అవకాశం వస్తుందని మాత్రం అనుకోవడం లేదు. ఇలాగే కొనసాగితే ఎందుకు తీసుకోకూడదనే ప్రశ్నలూ ఉత్పన్నమవుతాయి. ఫాస్ట్, స్పిన్‌ను అద్భుతంగా ఆడే బ్యాటర్‌ను వదులుకోకూడదు. అతడు 'గన్ షాట్' ప్లేయర్. జట్టులోకి వస్తే మాత్రం చాలా ఆనందిస్తా" అని వెల్లడించాడు. ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కూ జట్టును ఎంపిక చేయాల్సిఉంది. ప్రతిఒక్కరూ దేశవాళీ క్రికెట్ ఆడాలని.. అప్పుడే జాతీయ జట్టు కోసం పరిగణనలోకి తీసుకుంటామని బీసీసీఐ ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టును ప్రకటించాల్సిఉంది. వన్డే జట్టులోకి రావాలని గట్టిగా శ్రమించిన సంజు శాంసన్ ఇప్పుడు బీసీసీఐ ఆగ్రహానికి గురైనట్లు తెలుస్తోంది. విజయ్ హజారే ట్రోఫీలో ఆడకుండా.. దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. దీనిపైనే బీసీసీఐ గుర్రుగా ఉన్నట్లు క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. సరైన కారణం చూపించకపోతే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సెలక్టర్లు ఎంపిక చేసే అవకాశాలు లేనట్లేనని పేర్కొన్నాయి.

# ఖేల్‌రత్న పురస్కారాల ప్రదానం



**న్యూఢిల్లీ:** భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో.. చెస్ ప్లేయర్ డి.గుకేశ్, హాకీ స్టార్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్, షూటింగ్‌లో డబుల్ ఒలింపిక్ పతక విజేత మను బాకర్ ఈ అవార్డులు అందుకున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారిణులు జివాంజీ దీప్తి (పారా అథ్లెటిక్స్), జ్యోతి యర్రాజీ (అథ్లెటిక్స్) పురస్కారాలను స్వీకరించారు. వీరితోపాటు మరో 32 మంది అర్జున, ఐదుగురు ద్రోణాచార్య పురస్కారాలు అందుకున్నారు. లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) పురస్కారాలు స్వీకరించారు.

### అర్జున అవార్డులు అందుకుంది వీరే..

అన్ను రాణి (అథ్లెటిక్స్)
నీతూ (బాక్సింగ్)
స్వీటీ బురా (బాక్సింగ్)
వంతిక అగర్వాల్ (చెస్)
సలీమా (హాకీ)
అభిషేక్ (హాకీ)
సంజయ్ (హాకీ)
జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ)
సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)
స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్)
సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్)
అభయ్ సింగ్ (స్క్వాష్)
సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్)
అమన్ (రెజ్లింగ్)
రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్)
ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్)
అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్)
సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్)
ప్రణవ్ సూర్య (పారా అథ్లెటిక్స్)
హెచ్. హొకాటో సీమ (పారా అథ్లెటిక్స్)
సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్)
నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్)
నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్)
తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్)
నిత్యశ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)
మనీశా రాందాస్ (పారా బ్యాడ్మింటన్)
కపిల్ పర్మార్ (పారా జూడో)
మోనా అగర్వాల్ (పారా షూటింగ్)
రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్)

**అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్)**
సుచా సింగ్ (అథ్లెటిక్స్)
మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్)

**ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు)**
సుభాష్ రాణా (పారా షూటింగ్)
దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్)
సందీప్ సంగ్వాన్ (హాకీ)



# గతంలో ఎందుకు అనుమతించారు?

**- ఇర్ఫాన్ పఠాన్**

**ముంబై:** సెంట్రల్ కాంట్రాక్ట్ ఆటగాళ్లందరూ తప్పనిసరిగా పది ఆదేశాలను పాటించాలని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేశాయి. ఆటగాళ్లందరూ కలిసి ఒకే హోటల్‌లో ఉండాలనే నిబంధనపై భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త చర్చకు దారితీశాయి. అయితే, ఇది కేవలం విరాట్‌ను ఉద్దేశించి మాత్రమే మాట్లాడటం లేదని.. పొరపాటు ఎక్కడ జరిగిందో తెలుసుకోవడానికి ఈ ప్రశ్నలు అడిగినట్లు పఠాన్ వెల్లడించాడు. గతంలో గొప్ప ఆటగాళ్లందరూ ఒకే హోటల్‌లో ఉండేవారని.. కానీ, ఇప్పుడు మాత్రం సహచరులతో కలిసి ఉండటాన్ని అవమానంగా భావిస్తున్నారేమోనని వ్యాఖ్యానించాడు. 'భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ప్రతి క్రికెటర్ ఏదైనా పర్యటనకు వెళ్లినప్పుడు జట్టుతో పాటు ఒకే హోటల్‌లో కలిసి ఉండేవారు. ఇప్పుడు మాత్రం వేరేగా ఉండానికి ఎలా అనుమతి ఇచ్చారు?" అని ఇర్ఫాన్ పోస్టు పెట్టాడు. దానికి ఓ క్రికెట్ అభిమాని స్పందిస్తూ.. 'విరాట్‌ను ఉద్దేశించి మీరు ఈ వ్యాఖ్యలు చేశారా?' అనే అర్థంలో పోస్టు చేశాడు. 'నేను విరాట్ గురించి మాట్లాడటం లేదు' అని ఇర్ఫాన్ ప్రతి స్పందించాడు. బీసీసీఐ ప్రతిపాదించిన వాటిల్లో ఎక్కువగా ముగ్గురు క్రికెటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా ఎఫెక్ట్ కానున్నట్లు క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. వీరందరూ ప్రతి సిరీస్‌కు తమ కుటుంబాలతో వెళ్లిపోతారు. జట్టు ఆటగాళ్లతో కాకుండా వేరుగానే హోటల్ రూమ్‌లో ఉంటారు. ఇక దేశవాళీ క్రికెట్ ఆడి కూడా చాలా కాలమైంది. విరాట్ 2012లో, రోహిత్ 2016లో, బుమ్రా 2018లో తమ చివరి దేశవాళీ మ్యాచ్ ఆడారు. మ్యాచ్‌లు ఉన్నప్పుడు వ్యక్తిగత బ్రాండ్ ప్రమోషన్లకు బీసీసీఐ అనుమతి ఇవ్వడం లేదు. ప్రస్తుత తరంలో ఈ ముగ్గురు చాలా బ్రాండ్లకు అంబాసిడర్‌లుగా ఉన్నారు. అయితే, మ్యాచ్‌లు లేని సమయంలో షూటింగ్‌లు నిర్వహించుకొనే అవకాశం ఉంటుంది.

# అర్జున్ టెండూల్కర్‌తో కలిసి తొలిసారి ఆ మ్యాచ్ చూశా : పృథ్వీషా



**ముంబై:** ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదిక 50వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఇప్పటికే వారోత్సవాలను ముంబయి క్రికెట్ అసోసియేషన్ ప్రారంభించింది. 2018లో అండర్-19 వరల్డ్ కప్‌ను భారత్ నెగ్గడంలో కీలకపాత్ర పోషించిన పృథ్వీషాకు వాంఖడే స్టేడియంతో మంచి అనుబంధమే ఉంది. ఈ వేడుకలకు హాజరైన అతడు తొలిసారి ఇక్కడ చూసిన మ్యాచ్‌ను గుర్తుచేసుకున్నాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ తో కలిసి తొలిసారి మ్యాచ్‌ను చూసినట్లు వెల్లడించాడు. ఎంఎస్ ధోనీ నాయకత్వంలోని టీమ్ఇండియా ఫైనల్‌లో శ్రీలంకపై విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. "నా జీవితంలో గుర్తుండిపోయే తొలి జ్ఞాపకం అదే. 2011 వరల్డ్ కప్ ఫైనల్‌ను చూసేందుకు వచ్చా. అప్పుడు నాకు 11 ఏళ్లు. నా స్నేహితుడు అర్జున్ టెండూల్కర్‌తో కలిసి వీక్షించా. భారత్ విజయం సాధించడం ప్రత్యక్షంగా చూడటం భలేగా అనిపించింది. మనం వరల్డ్ కప్‌ను సగర్వంగా ఎత్తుకొన్న క్షణం అద్భుతం. అలాంటి అనుభవం తొలిసారి రుచి చూశా. చిన్నారులుగా మేం ఎప్పుడూ వాంఖడే స్టేడియంలో ఆడాలని కలలు కన్నాం. ఇప్పుడు మనం 50 ఏళ్ల సంబరాలను చేసుకుంటున్నాం. ప్రతిఒక్కరూ వేడుకలకు రావాలని కోరుతున్నా. ముంబయి ప్రజలంతా 19వ తేదీన భారీ సంబరాలు చేసుకోవాలి" అని పృథ్వీ షా వెల్లడించాడు.

# ఢిల్లీ స్క్వాడ్‌లో విరాట్‌కి చోటు..



**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ గ్రూప్ స్టేజ్‌లోని తొలి రెండు మ్యాచ్‌లకు ఢిల్లీ జట్టు తమ స్క్వాడ్‌ను ప్రకటించింది. ఇందులో వింతేముందంటారా? ఈసారి రంజీ మ్యాచ్‌లు మరింత ప్రత్యేకత సంతరించుకున్నాయి. స్టార్ క్రికెటర్లు బరిలోకి దిగబోతున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ జట్టులో విరాట్ కోహ్లి, రిషభ్ పంత్‌కు స్థానం కల్పించింది. పంత్ ఇప్పటికే ఓకే చెప్పగా.. కోహ్లి నుంచి ఎలాంటి స్పందన రాలేదని దిల్లీ క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. అయినాసరే అతడికి స్క్వాడ్‌లో చోటు కల్పించడం విశేషం. ఒకవేళ కోహ్లి ఆడటానికి అంగీకరిస్తే మాత్రం.. దాదాపు 13 ఏళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్‌లో అడుగు పెట్టినట్లు అవుతుంది. చివరిగా 2012లో రంజీ మ్యాచ్ ఆడాడు. మరోవైపు కోహ్లి మెడ నరం పట్టేసిందని.. ఆ నొప్పితో బాధపడుతున్నట్లు కథనాలు వస్తున్నాయి. దాని కోసం ఇంజెక్షన్లను కూడా తీసుకుంటున్నట్లు సమాచారం. దీంతో ఫైనల్-11లో ఆడటమూ కష్టమేనని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అతడి గాయంపై అధికారికంగా మాత్రం ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. ఇదే నిజమైతే ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తోపాటు ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడతాడా? లేదా? అనే విషయంలో ఉత్కంఠ నెలకొంది. రంజీ గ్రూప్ స్టేజ్‌లో మొదట సౌరాష్ట్రతో జనవరి 23న దిల్లీ తలపడనుంది. ఈ మ్యాచ్‌కు రిషభ్ పంత్ సారథిగా ఉంటాడని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, కెప్టెన్సీ వద్దని రిషభ్ స్వయంగా చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో అతడికి చోటు ఇచ్చిన దిల్లీ.. సారథ్య బాధ్యతలను మాత్రం ఆయుష్ బదోనికి అప్పగించనుందని సమాచారం. ఇప్పుడు సౌరాష్ట్రతో పంత్ మ్యాచ్ ఆడితే.. దాదాపు ఏడేళ్ల తర్వాత రంజీ ఆడినట్లు అవుతుంది. చివరిగా 2018 సీజన్‌లో పంత్ దేశవాళీ టోర్నీ బరిలోకి దిగాడు.

### అందరూ ఆడాల్సిందే..

బీసీసీఐ గైడ్‌లైన్స్ ప్రకారం.. ప్రతి ఒక్కరూ దేశవాళీ క్రికెట్‌లో ఆడాలి. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ ఇప్పటికే తమ జట్ల తరఫున ఆడేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు రోహిత్ శర్మ కూడా ఆడతాడని తెలుస్తోంది. ప్రస్తుతం ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యతో కలిసి నెట్స్‌లో సాధన చేస్తోన్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ కూడా స్టార్లను దేశవాళీలో ఆడాలని సూచించిన సంగతి తెలిసిందే. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఫామ్ అందుకోవచ్చని పేర్కొన్నాడు.



## అభిమానులను థ్రిల్ చేస్తున్న హరిహరవీరమల్లు పాట

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ప్రోమో కూడా విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేశారు. ఏం గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పవన్ కల్యాణ్ స్టైల్‌లో సాగుతున్న లిరిక్స్ ఆకట్టుకుంటూ.. అభిమానులను థ్రిల్ చేస్తున్నాయి. పెంచల్ దాస్ రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజిషన్‌లో పవన్ కల్యాణ్ పాడాడు. ఈ సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఏఎం రత్నం సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించారని ఇన్‌సైడ్ టాక్. ఇక ఈ చిత్రంలో ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.







## లోకల్ చానల్‌లో గేమ్‌ఛేంజర్
### నిందితుడి అరెస్టు


రాంచరణ్ నటించిన గేమ్ ఛేంజర్ విడుదల రోజే పైరసీ విషయంలో చిత్రయూనిట్‌కు బెదిరింపులు వచ్చాయని తెలిసిందే. పలు చోట్ల ఆన్‌లైన్‌లో సినిమా ప్రింట్ షేరింగ్స్ కూడా జరిగాయి. పైరసీ కావడంపై మూవీ టీం సైబర్ క్రైమ్ విభాగాన్ని కూడా ఆశ్రయించింది. విడుదల రోజే పైరసీ రావడంపై గేమ్ ఛేంజర్ టీం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా గేమ్ ఛేంజర్ ఏకంగా లోకల్ టీవీ ఛానెల్‌లో ప్రసారం కావడం గేమ్ ఛేంజర్ టీంను ఆందోళనకు గురి చేసింది. ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను సోషల్ మీడియాలో షేర్ కూడా చేశారు నెటిజన్లు. ఏపీలోని కాకినాడ ప్రాంతంలో సినిమాను లోకల్ ఛానెల్‌లో ప్రసారం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో అప్పలరాజు అనే వ్యక్తిని గాజువాకలో అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై ఇప్పటికే టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చిందంటూ ట్వీట్ చేశాడు.

## పుష్ప-2లో మరో 20 నిమిషాలు



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1850 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి రీలోడెడ్ వెర్షన్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను మేకర్స్ తాజాగా యాడ్ చేశారు. ముందుగా జనవరి 11న యాడ్ చేద్దామనుకున్నా అనుకోని కారణాల వలన జనవరి 17కి వాయిదా వేసింది. తాజాగా 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ థియేటర్ వెర్షన్‌లో కలిపింది. అయితే ఈ సీన్స్‌లో ఒక హైలెట్ సీన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ సీన్ ఎంటంటే.. పుష్ప పార్ట్ 1లో.. పుష్ప రాజ్(అల్లు అర్జున్) మెడలో ఉన్న లాకెట్‌ను అతడి అన్నయ్య (అజయ్) కోపంతో తీసుకోని వెళతాడు. అయితే అదే చైన్‌ను తీసుకువచ్చి పార్ట్ 2 క్లైమాక్స్‌లో పుష్పరాజ్ మెడలో వేస్తాడు అజయ్. ఈ సన్నివేశాన్ని విడుదల ముందు కట్ చేశారు మేకర్స్. మరోవైపు సుకుమార్ ఈ విషయం ఎలా మార్చిపోయాడు అంటూ విడుదల తర్వాత దీనిపై చర్చ కూడా జరిగింది. అయితే కొత్తగా యాడ్ చేసిన వాటిలో ఈ సీన్ కూడా ఉ ండడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

## పోలీసులకు చిక్కిన సైఫ్ ఇంట్లో పడిన దుండగుడు



బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడని తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని సైఫ్ నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో దాడి చేయగా.. సైఫ్ అలీఖాన్ ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం ముంబైలోని లీలావతి దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు సైఫ్ అలీఖాన్ . తాజాగా సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నేడు బాంద్రాపోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని ప్రశ్నిస్తున్నారు. ఇందుకు సంబంధించిన విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా సైఫ్ అలీ ఖాన్ ఇంట్లోకి ప్రవేశించడానికి దొంగలు ఫైర్ ఎస్కేప్ నిచ్చెనను ఉపయోగించారు. ఇది దోపిడీ ప్రయత్నం అని అనిపిస్తుందని ఇప్పటికే పోలీసులు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనపై దర్యాప్తు చేసే బాధ్యతను ప్రభుత్వం ప్రముఖ క్రైం బ్రాంచ్ అధికారి, ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ దయా నాయక్‌కు అప్పగించింది. ఈ నేపథ్యంలో క్రైమ్ బ్రాంచ్ అధికారులు, దయా నాయక్ బృందం ఇప్పటికే బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంటిని పరిశీలించింది. కట్టుదిట్టమైన భద్రత ఉన్న ఇంట్లోకి దొంగ ఎలా చొరబడ్డాడు? అనే అంశంతో పాటు సైఫ్‌పై దాడి చేసిన అనంతరం ఎలా తప్పించుకున్నాడు అనే కోణంలో దయా నాయక్ బృందం విచారణ చేయనుంది.



## మహేష్ సినిమాలో ప్రియాంకా చోప్రా
### అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంకా

పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని తెలిసిందే. ఈ భామ రీఎంట్రీకి రెడీ అయినట్టు ఇప్పటికే వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ బ్యూటీ ఫైనల్‌గా ఎస్‌ఎస్‌ఎంబీ 29తో మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై మెరిసేందుకు రెడీ అవుతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో ప్రియాంకా చోప్రా గురువారం సాయంత్రం టొరంటో నుంచి హైదరాబాద్‌లో ల్యాండైంది. దీనిక్కారణం మహేశ్ బాబు చేయబోతున్న కొత్త సినిమానేనట. ప్రియాంకా చోప్రా ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్‌ఎస్‌ఎంబీ 29 అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిందని నెట్టింట కథనాలు రౌండప్ చేస్తున్నాయి. ప్రియాంకా చోప్రా తప్పకుండా ఎస్‌ఎస్‌ఎంబీ 29లో భాగం కావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని నెట్టింట ఓ అభిమాని కామెంట్ చేయగా ఆమె ఫైనల్ అయిందని భావిస్తున్నా. అయితే మాత్రం అద్భుతమైనదని చెప్పాలి.. అని మరో అభిమాని కామెంట్ చేశారు. ఇదే నిజమైతే ఐదేళ్ల తర్వాత ప్రియాంకా చోప్రా చేయబోతున్న భారతీయ సినిమా ఎస్‌ఎస్‌ఎంబీ 29 కానుంది. మరి దీనిపై కొన్ని గంటల్లో క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ బీహారీ సుందరి ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు.

## చేప పులుసును వండిన నాగచైతన్య



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ సినిమా ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా నాగచైతన్య షూట్ లొకేషన్‌లో చేపలపులుసు వండిన వీడియోను షేర్ చేశారు మేకర్స్. అన్నా ఇంతకుముందు నాగచైతన్యను కలిసిన కదా.. అప్పుడు మా అంత బాగా ఆయన చేత్తోనే చేపల పులుసు వండుతనని మాటిచ్చినడు. ఆ మాటెంతవరకు కరెక్ట్ అవుతుందో చూడటానికి మేం వెళ్లాం. అచ్చం మాలాగే కట్టెల పొయ్యిపై రుచికరమైన చేపల పులుసు వండాడంటూ ఓ స్థానిక వ్యక్తి సంభాషణలతో సాగుతుంది వీడియో. షూటింగ్ టైంలో చైతూ వండిన చేపల పులుసు తిన్న స్థానికులు సూపర్‌గా ఉందంటూ కితాబిచ్చారు. యేటలో చేపలు పట్టేసాక..మంచి పులుసు ఎట్టేయాలి కదా అంటూ సాగుతున్న మేకింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



## ఎమర్జెన్సీకి అవార్డు పక్కా



బాలీవుడ్‌లో ఉన్న సెల్ఫ్‌మేడ్ లేడీ యాక్టర్లలో టాప్‌లో ఉంటుంది కంగనారనౌత్. గ్లామరస్ పాత్రలతోపాటు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. చాలా కాలంగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఈ యాక్టర్ కమ్ పొలిటిషియన్ తాజాగా ఎమర్జెన్సీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రాన్ని దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాలనలో 1975 జూన్ 25 నుండి 1977 వరకు కొనసాగిన ఇండియన్ ఎమర్జెన్సీ ఆధారంగా తెరకెక్కించారు. ఎమర్జెన్సీ సమయంలో పౌరహక్కుల సస్పెన్షన్, ఇందిరా గాంధీ వ్యతిరేకుల అరెస్టుతోపాటు పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిసిందే. ఎమర్జెన్సీ టైంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా నిలబడ్డ ప్రముఖ రాజకీయ వేత్త జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పాత్రలో పాపులర్ బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్ నటించగా.. అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే, భూమికా చావ్లా ఇతర కీలక పాత్రలు పోషించారు. పొలిటికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో కంగనారనౌత్ ఇందిరాగాంధీ పాత్రలో నటించింది. నేడు (జనవరి 17న) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఓ వైపు లీడ్ రోల్‌లో నటిస్తూనే.. మరోవైపు డైరెక్టర్‌గా మెగాఫోన్ పట్టింది. మరి కంగన రనౌత్ ఎమర్జెన్సీ గురించి నెట్టింట టాక్ ఎలా ఉందో తెలుసుకుందాం.


Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : TELTEL/2023/87657